Marking Scheme for Telugu (AP) (107)

Sample Question paper 2023 - 24

Class: XII Marks: 80

Telugu. Time: 3hours

———————————————————————————————————————

—

# సూచనలు

1.విద్యార్థి సమాధానమును గ్రాంధిక భాషలో గాని వ్యవహారిక భాషలో గాని వ్రాయవచ్చును . సమాధాన మునకు కేటాయించిన మార్కులలో అక్షర దోషములు ఎన్ని ఉన్నను 1/8 మార్కులు మాత్రమే తగ్గించాలి.

2. ఒకే దోషము పునరావృతమైన చో దానిని ఒక దోషము గానే పరిగణించాలి,

3. మూల్యాంకనం విద్యార్థులను ప్రోత్సహించే విధంగా సాగాలి . అయితే విద్యా ప్రమాణాలు కాపాడటం కూడా మూల్యాంకన కర్తల విధి అని గ్రహించాలి.

**భాగము – ఎ**

1. క్రింది గద్యము లను చదివి ఏదైనా ఒక దానిని ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి. $6 \times 1 = 6$

A. i ) C. 1901

ii.) A. రవీంద్రనాథ్ ఠాగూర్

iii. ) C. అమెరికా

iv.) D. భారత్

v. ) B. డిసెంబర్10

vi ) C. నైపాల్

B

. i ) B. పాశ్చాత్యులు

ii. ) A. పూర్వగాథాలహరి

iii.) A. జె.టి.యస్. హాల్డెన్

iv.) B. ద్రావిడభాష

v. ) A. తెలుగు

vi ) D. శ్రీకృష్ణదేవరాయలు

2. క్రింది గద్యము లను చదివి ఏదైనా ఒక దానిని ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి. $6 \times 1 = 6$

A .

i ) D. A మరియు B

ii. ) C . కొట్టారకరాజు

iii.) B. కళాకారులెవరు నోరు తెరిచి మాట్లాడక పోవడం

iv.) D. కథాకళి యొక్క సంస్కృతిని పాశ్చాత్యులకు అందించడానికి

v. ) B. సంస్కృత కావ్యాలలో దాగి ఉన్న రహస్యాలను

vi ) A. నంబూద్రి

B .

i ) A. మానవ సంభందాలు

ii. ) B. సర్వేపల్లి రాధ కృష్ణన్

iii.) D. స్వప్న కథ

iv.) A. క్రీస్తు చరిత్ర

v) C. కవి కోకిల

vi ) B. 1895

## భాగము - బి

3. కింది ప్రశ్నలలో ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయము. ప్రతి ప్రశ్న కి నాలుగేసి సమాధానాలు ఉన్నాయి .వాటిలో సరైన సమాధానమును ఎన్నుకొని రాయండి .6 × 1 =6

i. . A. ఉత్పలమాల

ii. D. మత్తేభం

iii. . B. మగణం

iv. **C.** 48

v. B. స గ

vi ) D. తేటగీతి

vii ) D. B మరియు D

**4. కింది ప్రశ్నలలో ఏవైనా ఆరింటికి వాని దిగువ ఇచ్చిన సమాధానాలలో సరియైన సమాధానం ఎన్నుకొని రాయండి.**
**6 x 1=6**

i. C. ఆమె కంఠస్వరం కోకిల పాటలా ఉంది.

ii. B. ఉత్ప్రేక్షాలంకారం

iii. C. రూపకాలంకారం .

iv. B. శ్లేషాలంకారం

v . C. అర్థ అంతరన్యాసాలంకారం

vi ) C. అతిశయోక్తి

vii ) B. 2 రకాలు.

**5. కింది ఆంగ్ల గద్య భాగాన్ని తెలుగులో అనువదించండి. 5 మార్కులు**

**అక్షరదోషాలు లేకుండా , చక్కటి వాక్యనిర్మాణంతో భావాత్మకమైన అనువాదమనకు పూర్తి మార్కులు ఇవ్వవచ్చును.**

**జవాబు**

విద్య మన కళ్ళు తెరిపిస్తుంది మరియు మరేదైనా కాకుండా మన మనస్సును విస్తరించగలదు. ఇది మనం ప్రపంచాన్ని ఎలా చూస్తామో నిరంతరం పునర్నిర్మించడాన్ని అనుమతిస్తుంది, ఇది మెరుగైన మరియు మరింత చక్కటి జీవితానికి దారి తీస్తుంది. మరియు ఇదంతా విద్యార్థిగా ఉండటంతో మొదలవుతుంది. మీరు ఏ స్థాయి విద్యను పూర్తి చేసినప్పటికీ, విద్యార్థుల కోసం ఈ ప్రేరణాత్మక మాటలు నేర్చుకోవడం పట్ల మీ అభిరుచిని పునరుజ్జీవింపజేసేందుకు మిమ్మల్ని ప్రేరేపిస్తాయి. మేము పుస్తకాలు, ప్రయాణం లేదా విభిన్న జీవిత అనుభవాలను కలిగి ఉన్న వ్యక్తులతో మాట్లాడటం ద్వారా జ్ఞానాన్ని పొందుతాము. అభివృద్ధికి కట్టుబడి ఉండటం మరియు అది ప్రపంచాన్ని ఎలా మెరుగుపరుస్తుందో చూడటం జీవితంలోని గొప్ప ఆనందాలలో ఒకటి.

## భాగము – సి

**6. కింది వానిలో ఏదైనా ఒక అంశమును గూర్చి 200 పదాలకు మించకుండా వ్యాసము వ్రాయుము. మార్కులు 1 × 6 = 6**

ఉపోద్ఘాతం , వ్యాసం ఎత్తుగడలో చూపిన ప్రతిభకు - 1 మార్కు

విషయ విశ్లేషణ లో భాగంగా విషయ ప్రాధాన్యత &

పరిజ్ఞానం , విషయ పరిశీలన మీద దృష్టి పెట్టినచో - 5 మార్కులు

జాతీయాలు సామెతలు సూక్తులు అవసరాన్ని బట్టి ఉపయోగించిన -1 మార్కు

ప్రతిభతో కూడిన ముగింపుని ఇచ్చినచో -1మార్కు

i. మాతృభాషలో విద్యాభోదన
ii. నేటి యువత పై సామాజిక మాధ్యమాల ప్రభావం
iii. జాతీయ సమైఖ్యత
iv. కోవిడ్ -19 నేర్పిన పాఠాలు

## భాగము – డి

**7. కింది ప్రశ్నలలో రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి.**
**2 x 5= 10**

**i) పూర్వపు తెలుగు వారి ఆటలను గురించి వివరించండి?**

జ ) పూర్వము ఏడు లేక ఎనిమిది సంవత్సరాలు వచ్చే వరకూ, మనదేశములో బాలబాలికలు ఇద్దరూ కలిసి, అడుకొనేవారు.. అయ్యలరాజు నారాయణామాత్యుడు, తన "హంస వింశతి కావ్యంలో, పూర్వం వారి ఆటలను గూర్చి, ఒక జాబితాను ఇచ్చాడు. అందువల్ల ఆ ఆటల పేర్లు తెలిశాయి. కాని, అవి ఆడుకొనే విధము తెలియడంలేదు. వీనిలో కొన్ని ఆటలు, ఇంట్లోనే ఆడేవారు. కొన్ని, వెలుపల ఆడేవారు. మరికొన్ని, ఇంట్లోనూ, బయటా, బాలబాలికలు ఇద్దరూ కలిసి, అడుకొనేవారు. కొన్ని ఆటల పేర్లు : 'అచ్చనగండ్లు' అనే ఆటను, బాలికలే ఆడేవారు. -'కోతి కొమ్మచ్చులు' ఆటను, బాలురు మాత్రమే ఆడుతారు. కుందికట్టు, కంబాలాట, పుట్టచెండ్లు, డాగిలిమూతలు మొదలైన ఆటలను, బాలబాలికలు ఇద్దరూ ఆడతారు. ఒకే ఆటకు, ఒక్కొక్క ప్రాంతంలో, ఒక్కొక్క పేరు ఉండేది. కోతి కొమ్మచ్చికి, కోల క్రోతులని, కుందికట్టుకు, కుందికాళ్ళు, కుందెన గిరి, కుందెన గుడి అని, పేర్లు ఉండేవి.

ఇప్పుడు జాతీయ క్రీడలని చెప్పవలసి వస్తే, "చిడుగుడు", "ఉప్పనబట్లు" అనే ఆటలనే, చెప్పుకోవాలి. ఉప్పనబట్టేలు, చిడుగుడాట, బొంగరాలయాట, గాలిపటము ఎగురవేయడం, అచ్చనగండ్లయాట, ఓమన గుంటలు, జూదము,

పులి జూదము, చదరంగము మొదలైన ఆటలు, ఆరు ఏడు వందల సంవత్సరాలకు పూర్వం ఉన్న మన తెలుగు ఆటలు.

**అక్షర దోషాలు లేకుండా చక్కగా వివరించి వ్రాస్తే 5 మార్కులు**

**Ii) చాటు పద్యాల్లో ప్రజా జీవనాన్ని వివరించండి?**

జ) చాటు పద్యాల్లో ప్రజా జీవనాన్ని అధికంగా చిత్రించిన మొనగాడు, "శ్రీనాథుడు".. శ్రీనాథుడు, ప్రౌఢదేవరాయలను దర్శించడానికి కర్ణాట రాజ్యానికి వెళ్ళాడు. అక్కడ శ్రీనాథుడికి రాజదర్శనం చాలా ఆలస్యంగా దొరికింది. అప్పుడు శ్రీనాథుడు కర్ణాట రాజ్యలక్ష్మిని ఇలా ప్రార్థించాడు. "ఓ తల్లీ ! కన్నడ రాజ్యలక్ష్మీ ! నేను కళ్ళాయి ధరించాను. చీరను తలపాగాగా చుట్టుకున్నాను. కూర్పాసమును తొడుగుకున్నాను. వెల్లుల్లినీ, తెలగపిండినీ, వితంతువు వడ్డింపగా తిన్నాను. మజ్జిగ లేక గంజి త్రాగాను. పదార్థాల రుచులు బాగాలేవని నిందించాను" అని ఆ రోజులలోని కర్ణాట దేశీయుల వేషంతో పాటు, ఆనాటి భోజన విశేషాలు కూడా, శ్రీనాథుడు తన ఈ చాటుపద్యంలో తెలిపాడు.

శ్రీనాథుడు పలనాడు వెళ్ళినప్పుడు, అక్కడ జొన్న కలి, జొన్న గంజి, జొన్నన్నము, జొన్నపిసరు తప్ప, సన్నన్నము సున్న అని, పలనాటి విశేషాలు స్పష్టంగా చెప్పాడు. పలనాటికి రంభ వెళ్ళినా, ఏకులే వడుకుతుందనీ, మన్మథుడు వెళ్ళినా, జొన్న కూడే తినక తప్పదనీ, శ్రీనాథుడు ఆనాటి పలనాటి జన జీవనాన్ని చమత్కారంగా చాటువులలో చిత్రించాడు.

శ్రీనాథుడు సామాన్య గ్రామ పురోహితుని ఇంటి స్థితిని, ఒక చాటు పద్యంలో ఇలా చెప్పాడు. పురోహితులకు దోసెడు కొంప, ఆ కొంపలో పశువుల త్రొక్కిడి ఉంటుందట. ఆ ఇంటిలో మంచము, దూడ గొద్ది, పాసిపోయిన అన్నము, చిన్నపిల్లల శౌచము, విస్తరాకులు, మాసిన కుండలు ఉంటాయని, శ్రీనాథుడు తన చాటువులో ఏకరువు పెట్టాడు.

శ్రీనాథుడు తన అవసాన దశలో చెప్పిన "కవిరాజు కంఠంబు" అనే సీసపద్యంలో, ఆనాటి ప్రజాజీవన రేఖ కనబడుతుంది. చేతికి వెదురు గొడియ తగిలించడం, నల్లగుండు భుజం మీదికి ఎక్కించడం, వంటి శిక్షలు, ఆనాడు నిర్బంధితులకు ఉండేవని, ఆ చాటువు వల్ల తెలుస్తుంది.

ఈ విధంగా చాటువుల్లో ప్రజా జీవనం చిత్రించబడింది.

**అక్షర దోషాలు లేకుండా చక్కగా వివరించి వ్రాస్తే 5 మార్కులు**

**Iii) తెలుగులో వచ్చిన జాతీయోద్యమ కవిత్వాన్ని వివరించండి**.

జ ) బిపిన్ చంద్రపాల్, వందేమాతరం ఉద్యమ ప్రచారానికి ఆంధ్రకు వచ్చినపుడు, చిలకమర్తి లక్ష్మీ నరసింహంగారు, "భరతఖండాన్ని పాడి ఆవుతో పోలుస్తూ, చక్కని పద్యం చెప్పారు. చిలకమర్తి వారే, ప్రభుత్వం విధించిన పన్నులను గూర్చి పద్యం చెప్పారు. చన్నాప్రెగడ భానుమూర్తి గారు, డ్రెయిన్ సిద్ధాంతం గురించి రాశారు. వందేమాతరం ఉద్యమంలో జరిగిన స్వదేశీ ఉద్యమం యొక్క ప్రేరణతో, భానుమూర్తి గారు, దేశంలో వాడుకొనే వస్తువులు అన్ని విదేశాల నుండి వెగుమతి కావడాన్ని, ఆక్షేపిస్తూ పద్యం చెప్పారు.

గరిమెళ్ళ వారు, వందేమాతరం ఉద్యమం దశలో, భారతమాత భావాన్నీ, స్వరాజ్య నినాదాన్ని, పాటగా రాశారు. గాంధీజీని మించిన సామ్యవాది లేడని, "చుక్కబొట్ల సత్యనారాయణ మూర్తి" గేయం రాశాడు.

సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించే వరకూ, భరతమాత పుత్రులు నిద్రపోరాదని, బలిజేపల్లి "చైతన్య గీతిక"ను ఆలపించారు.

గరిమెళ్ళ సత్యనారాయణగారు “మా కొద్దీ తెల్లదొరతనము” అనే పాటను రాశారు. గరిమెళ్ళతో జాతీయ కవిత్వం రాసిన అనేకమంది కవులు, ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. వారు లాఠీ దెబ్బలు తిని, జైళ్ళకు వెళ్ళారు. ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినపుడు, కవులు ఎన్నో గేయాలు రాశారు. గాంధీ హత్య జరిగినపుడు కవులు 'ఎలిజీలు', అనగా విచార గీతాలు రాశారు. గాంధీ చరిత్రను కావ్యాలుగా, దండకాలుగా రాశారు.

ఈ విధంగా తెలుగులో, జాతీయోద్యమ కవిత్వం వర్ధిల్లింది.

**అక్షర దోషాలు లేకుండా చక్కగా వివరించి వ్రాస్తే 5 మార్కులు**

**Iv) వేమన నీతులను వివరించండి?**

జ ) వేమన చెప్పిన నీతులు, వేమన పేరును, తెలుగుదేశంలో ఆచంద్రార్కస్థాయిగా నిలిపాయి. నీతులు ఈ లోకంలో ఇతరులకూ, తనకూ,

సౌఖ్యాన్ని కల్గిస్తాయి. వేమన చెప్పిన నీతులు స్వార్ధములు, పరార్ధములు అని, రెండు విధాలుగా ఉన్నాయి. వేమన చెప్పిన నీతులకు, ఆయన అనుభవమే మూలము. వేమన మంచి చెడ్డలను రెంటినీ చేసి, దానిలోని తత్త్వమును బాగా గ్రహించి, ఇతరులకు బోధించినవాడు. అందువల్లనే, సామాన్య నీతిగ్రంథాలలో లేని తీవ్రత, వేమన నీతి పద్యాలలో ఉంది.

**దానము ఇవ్వడానికి పాత్రము** : వేమన, దానము ఇవ్వడానికి, పేదరికమే ముఖ్యమైనది, అని చెప్పాడు. దానము ఇవ్వడానికి నిర్ణయించేటప్పుడు, కులము, జాతి, గుణము మొదలయినవి చూడవలసిన అవసరంలేదనీ, "పేదరికము" మాత్రమే ముఖ్యమనీ, వేమన నీతి.

**అహింసా వ్రతము పాటించడం** : వేమనకు, అహింసా వ్రతంపై, ప్రీతి ఎక్కువ. జీవిని, జీవి చంపితే, అది శివుడిని చంపినట్లేయనీ, నిజము తెలుసుకొంటే, జీవి శివుడేయనీ, వేమన చక్కని అహింసా నీతిని బోధించాడు. వేమనకు, హింస ఇష్టము కాదు. వేమనకు, శత్రువును హింసించడం కూడా, ఇష్టము లేదు.

చంపడానికి యోగ్యుడైన శత్రువు తన చేతికి చిక్కినా, అతనికి కీడు చేయరాదనీ, అతనికి మేలు చేసి పొమ్మనాలనీ, వేమన చెప్పాడు.

**శౌర్య ప్రదర్శన** : శౌర్యాన్ని, తన కంటే బలవంతులపై చూపించడం అవివేకమని, వేమన చెప్పాడు. తన బలాన్నీ, ఇతరుల బలాన్నీ సరిగా గుర్తించకుండా, పట్టుదలతో ఎదుటివారిని ఎదిరించడం, మంచిది కాదని వేమన చెప్పాడు.

**ప్రపంచంలో ధన ప్రాధాన్యము**: కులము, గోత్రము, విద్య ఉన్నవారు కూడా, ధనం ఉన్నవారికి, బానిసలని వేమన సత్యాన్ని చెప్పాడు.

ఈ విధంగా వేమన అనేక నీతులను చెప్పాడు.

**అక్షర దోషాలు లేకుండా చక్కగా వివరించి వ్రాస్తే 5 మార్కులు**

**8. కింది వానిలో ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్య రాయండి.**
**1 x 4 = 4**

1. కవి / రచయిత పరిచయం: పాఠం పేరు , రచయిత పేరు వ్రాస్తే- 1 మార్కు

2. సందర్భం: సరైన సందర్భం, ఎవరు ఎవరితో అన్నారు వ్రాస్తే - 1 మార్కు

3. భావం: ఇచ్చిన వాక్యానికి సరి అయిన భావార్థం రాస్తే - 1 మార్కు

**9. కింది పద్యములలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యం రాయండి.**
**1 x 6 =6**

అన్వయ క్రమం పద విభజన 1 మార్కు

ప్రతి పదానికి అర్థం సరిగా వ్రాస్తే 4 మార్కులు

పద్యానికి తగిన తాత్పర్యము వ్రాస్తే 1 మార్కు

**i )** నుతజలపూరితంబులగు నూతులు నూఱిటికంటె సూనృత

జ ) సూనృత, వ్రత = నిజము మాట్లాడుటయే, నియమముగా గలవాడా !

నుతజల పూరితంబులు+అగు = మంచినీటి చేత, నిండినవైన

నూతులు = చేదతో నీరు తోడుకొనే బావులు

నూఱిటి కంటెన్ = వంద కంటె

ఒక బావి = ఒక దిగుడు బావి (మెట్లపై క్రిందికి దిగి, నీరు ముంచుకొనే బావి )

మేలు. = ఉత్తమమైనది

మఱి బావులు = మఱి అటువంటి దిగుడు బావులు

నూఱిటి కంటెన్ = వంద కంటే

ఒక్క = ఒక

సత్క్రతువది (సత్ + క్రతువు + అది) = ఒక మంచి యజ్ఞం

మేలు =ఉత్తమమైనది

తత్ = అటువంటి

క్రతు శతంబున కంటెన్ = నూరు యజ్ఞముల కంటే

సుతుండు =కుమారుడు

మేలు = మంచిది (ఉత్తమము)

తత్ = అటువంటి

సుత, శతకంబు కంటెన్ = కొడుకులు, నూరుమంది కంటే

చూడగన్ = పరిశీలించి చూడగా

ఒక సూనృత వాక్యము = ఒక సత్యవాక్యము

మేలు = ఉత్తమమైనది

**తాత్పర్యం :** సత్యము మాట్లాడుటయే, వ్రతముగా గల ఓ రాజా! మంచినీటితో నిండిన చేదుడు బావులు నూరింటి కంటె, ఒక దిగుడు బావి మేలు. కాగా, అటువంటి బావులు నూరింటి కంటె, ఒక మంచి యజ్ఞము మేలు. అటువంటి నూరు యజ్ఞాల కంటె, ఒక పుత్రుడు మేలు. అటువంటి పుత్రులు నూరుమంది కంటె, ఒక సత్యవాక్యం మంచిది.

ii) జనకుని భంగి రామ నృపచంద్రుని, నన్నును దల్లిమాఱుగాఁ

జ ) రామ = రాముడు అనే

నృప, చంద్రుని = రాజులలో చంద్రుని వంటి వానిని

జనకుని భంగిన్ = తండ్రి వలెనూ

నన్నునున్ =నన్ను (అనగా ) సీతమ్మ నైన నన్ను బఉంద్ర

తల్లి మాఱుగాన్ = తల్లికి బదులుగానూ (అనగా తల్లి వలెనూ)

కని = చూచి

కొలువంగన్= సేవించుటకు

నేర్చు = ఇష్టపడే

గుణ గణ్యునిన్ = సద్గుణములచే కొనియాడదగిన వాడుమా

నీతి పారగున్ = నీతిలో మిక్కిలి నేర్పరియునూ ఐన

లక్ష్మణున్ = లక్ష్మణుని

అవివేకము చేతను = తెలివిలేనితనంతో

వినఁ గనరాని = అరుదైన (వినడానికి అయోగ్యమైన

పల్కులు = మాటలు

పల్కినట్టి = మాట్లాడినట్టి

ఆ =ఆ

వినుత=ప్రసిద్ధమైన

మహాఫలంబు = గొప్ప ఫలితాన్ని (ఆ, గొప్ప పాప ఫలితాన్ని)

అనుభవించితిన్ = (నేను) అనుభవించాను

అని =అని

చాటి చెప్పుమా = అని స్పష్టంగా చెప్పు ('డప్పు' కొట్టి చాటించేటట్లు,గట్టిగా చెప్పు )

**తాత్పర్యం :** శ్రీరామచంద్రుణ్ణి తండ్రిగానూ, నన్ను తల్లికి బదులుగానూ చూసి, నుమ్మల్ని సేవించడానికి ఇష్టపడే గుణవంతుడూ, నీతిపండితుడూ అయిన

లక్ష్మణుని, అవివేకంతో వినరాని, కనరాని మాటలు మాట్లాడినట్టి, ఆ ప్రసిద్ధమైన గొప్ప ఫలితాన్ని. నేను అనుభవించానని, స్పష్టంగా చెప్పు.

**10 . కింది ప్రశ్నలలో ఒకప్రశ్నకు ఇరవై వాక్యాలలో జవాబు రాయండి.**
**1 x 5 = 5**

**i )** కలేకూరి ప్రసాద్ స్త్రీలలో ఆశించిన చైతన్యం ఏమిటి?

జ ) కలేకూరి ప్రసాద్ స్త్రీలలో చైతన్యం రావాలని కోరాడు. స్త్రీలు అందరూ ఏకమై రాక్షసుల్లా ఆడవాళ్ళను కట్నాల కోసం పీడించే సమాజాన్ని ఎదిరించాలన్నాడు. స్త్రీలూ, పురుషులూ అనే తేడా లేకుండా, మనుషులు అందరూ సమానం అన్న సమాజం రావాలని కోరుకున్నాడు
ప్రస్తుతం దేశంలో ఆడదాని కన్న అడవిలో చెట్టుకే విలువ ఇస్తున్నారని' ప్రసాద్ బాధపడ్డాడు. ఆడపడుచును ఆరడిపెట్టే స్త్రీలు కూడా తమకు తమ అత్తవారింట్లో అటువంటి ఆరడియే తప్పదని గుర్తించాలని హితవు చెప్పాడు. అలాగే కోడలు బ్రతుకులో నిప్పులు పోసే అత్తగారుకూడా తమ కూతుళ్ళకూ, అత్తవారిండ్లలో అటువంటి బాధలే సంభవిస్తాయని, అప్పుడు తమకు కూడా గర్భశోకము తప్పదనీ, గుర్తించాలని, జ్ఞానోపదేశం చేశాడు. అక్కలనూ, చెల్లెళ్ళనూ ఏడుస్తూ కూర్చోవద్దనీ, స్త్రీలపై జరిగే వరకట్న దురాచారాలను ఎదిరించాలనీ, స్త్రీలలో చైతన్యం రావాలనీ కలేకూరి ప్రసాద్ హెచ్చరించాడు.

**అక్షర దోషాలు లేకుండా చక్కగా వివరించి వ్రాస్తే 5 మార్కులు ఇవ్వవచ్చు**

**ii) అద్దేపల్లి దర్శించిన కొత్త మానవుడు ఎలా ఉన్నాడు?**
**జ )**

**అద్దేపల్లి ముందు నిలబడిన కొత్త మానవుడు :**

1. బియ్యంలో రాళ్ళులా, తెలుగులో ఇంగ్లీషు పదాలు కలిపి నేటి నాయకులూ, మేధావులూ, సినిమా తారలూ, తెలుగు ఉపాధ్యాయులూ మాట్లాడు తున్నారు.
2. విద్యను వ్యాపారంగా మార్చిన ఇంగ్లీషు కాన్వెంట్లు, ఇంగ్లీషు రైముల కుప్పిగంతుల క్రింద, తెలుగు పాటల ఊపిరిని తొక్కి వేస్తున్నాయి.
3. చెవులు పగిలేలా గట్టిగా ధ్వని చేస్తూ వచ్చి, వేర్వేరు భావాలు అన్నీ మెల్లగా ధన సముద్రంలో కలుస్తున్నాయి. కాబరే నృత్యాన్ని నిషేధిస్తే, పాప్ డాన్సులు పేరుతో, చట్టబద్ధంగా అవి సాగుతున్నాయి. సంప్రదాయము, ఆధునికత,

సంస్కారం అనే మూడూ కలిసిన పంచుకోళ్ళ కషాయం తాగుతున్న మాటలతో, తెలుగుదనం అస్తిత్వం కోసం, సముద్రంలా కన్నీరు కారుస్తూ, నిలబడ్డ కొత్త మానవుడిని, అద్దేపల్లి దర్శించారు.

**అక్షర దోషాలు లేకుండా చక్కగా వివరించి వ్రాస్తే 5 మార్కులు ఇవ్వవచ్చు.**

iii) సత్య ప్రాశస్త్యాన్ని గురించి శకుంతల ఏమని పలికింది ?

**జ )** శకుంతల తన భర్తయైన దుష్యంతునితో సత్యము యొక్క గొప్పతనాన్ని గూర్చి ఇలా చెప్పింది.1) "మంచినీటితో నిండిన నూరు నూతుల కంటె ఒక దిగుడు బావి మేలు. అటువంటి నూరు బావుల కంటే, ఒక మంచి యజ్ఞము మేలు. అట్టి యజ్ఞాల కంటే ఒక పుత్రుడు మేలు. నూరు మంది పుత్రుల కంటే, ఒక సత్యవాక్యము ఉత్తమము.

2) ఒక త్రాసులో వేయి అశ్వమేధాలను ఒక వైపునా, ఒక సత్యవాక్యాన్ని మరొకవైపునా, ఉంచి తూస్తే, సత్యం వైపు బరువు ఉండడం వల్ల, సత్యవాక్యము ఉన్నవైపునకే ముల్లు చూపిస్తుంది. వేయి అశ్వమేధముల కంటె సత్యవాక్యమే గొప్పదని దీనిని బట్టి తెలుస్తుంది.

3) పుణ్యతీర్థాలు అన్నింటికీ వెళ్ళడం, వేదాలను అన్నింటినీ అధ్యయనం చేయడం అనేవి, ఒక్క సత్యవాక్యంతో సమంకావు. ధర్మము బాగా తెలిసిన ఋషులు, అన్ని ధర్మాల కంటె, సత్యవాక్యమే గొప్పదని అంటారు. కాబట్టి సత్యవాక్యము గొప్పది అని గుర్తించి, కణ్వాశ్రమంలో నీవు చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చుము. నీ కుమారుని దయతో చూడుము." అని శకుంతల, దుష్యంతునకు సత్యవాక్య ప్రాశస్త్యాన్ని వివరించి చెప్పింది.

**అక్షర దోషాలు లేకుండా చక్కగా వివరించి వ్రాస్తే 5 మార్కులు ఇవ్వవచ్చు**

**11. కింది వానిలో ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్య రాయండి. 1 x 4 = 4**

1. కవి / రచయిత పరిచయం: పాఠం పేరు , రచయిత పేరు వ్రాస్తే- 1 మార్కు

2. సందర్భం: సరైన సందర్భం, ఎవరు ఎవరితో అన్నారు వ్రాస్తే - 1 మార్కు

3. భావం: ఇచ్చిన వాక్యానికి సరి అయిన భావార్థం రాస్తే - 1 మార్కు

**12.కింది ప్రశ్నలలో ఒకదానికి సమగ్రంగా సమాధానం రాయండి. 1x6=6**

I )ఆశ ఖరీదు అణా' నాటిక సారాంశాన్ని రాయండి.

జ ) ఒక మహానగరంలో, ఒక వీధిలో, పెద్ధ మేడ ఉంది. దాంట్లో సుమారు 22 మంది మధ్యతరగతి బడుగు జీవులు, కాపురం ఉంటున్నారు. కొత్తగా ఓ యువకుడు మేడ చివరి అంతస్తు చివరి గదిలోకి, అద్దెకు వచ్చాడు. ఆ మేడ మెట్ల దగ్గర, ఒక పింఛనీ తీసుకొనే తొమ్మిదిమంది సంతానం గల తాత ఉన్నాడు. ఆ తాతకు ఎన్నో కష్టాలు ఉన్నాయి. పెళ్ళి కాని ఆడపిల్లలూ, ఉద్యోగాలు లేని మగపిల్లలూ, తాతకు ఉన్నారు. కాని, రెండు గదుల్లో హాయిగా, తాత సంసారం సాగిస్తున్నాడు. కృష్ణవేణి అనే అమ్మాయి, ఏదో ఉద్యోగం చేస్తోంది. ఆ అమ్మాయి కూడా, మేడలో, పక్షవాతం తల్లితో, నిరుద్యోగి అయిన అన్నతో ఉంటోంది. పగలు ఆఫీసులో ఉద్యోగం. ప్రొద్దున్న, రాత్రి వంట. అలా ఈమె జీవితం, కష్టంగా సాగుతోంది. కొత్తగా అద్దెకు వచ్చిన యువకుడు, నిరుద్యోగి ఏవో భయం వేసే బొమ్మలు. వేస్తుంటాడు. పెళ్ళికాని ఓ యువకుడూ, బ్యాంకు ఉద్యోగీ, కూడా తన వాళ్ళతో అదే మేడలో ఉంటున్నాడు. కృష్ణవేణి స్నేహితురాండ్రు, ఇందిర, లక్ష్మి, వారి అన్న, కూడా అదే మేడలో మరో వాటాలో ఉంటున్నారు. ఇందిర అన్న కూడా నిరుద్యోగి. ఆ నిరుద్యోగి జేబులో కాణీ లేదు. ఎక్కడి నుంచైనా నడచు కుంటూనే ఇంటికి వస్తాడు. లక్ష్మికీ, ఇందిరకూ, పెళ్ళిళ్లు కాలేదు. ఇందిర తండ్రి జైలులో ఉంటున్నాడు. ఇందిర తల్లి, రోగిష్టిది. కొత్తగా అద్దెకు వచ్చిన యువకుడి బొమ్మలు, ఎవరూ కొనరు. అతడికి తినడానికి కూడా తిండిలేదు. చేతి ఉంగరం అమ్మి, అద్దె అడ్వాన్సు ఇచ్చాడు

కృష్ణవేణి ఉద్యోగం చేసి తనను పోషించడం, ఆమె అన్నకు ఇష్టంలేదు. తనకు ఉద్యోగం వస్తే, కృష్ణవేణిని ఉద్యోగం మాన్పిద్దామని ఆశగా అతడు ఎదురు చూస్తున్నాడు. తాత పెద్ద కోడలుకు పురుడు వచ్చింది. చిన్న కోడలుకు జ్వరం. అసలు మనం ఎందుకు పుట్టామా ? అని తాత భార్యకు, అనుమానం. తాతకు శరీరంలో రకరకాల జబ్బులు, తాత మాత్రం, ఎప్పుడూ, తన దరిద్రానికి విచారించడు. కృష్ణవేణి చేస్తున్న త్యాగం వల్ల ఎవరికీ, లాభం లేదు. ఇలా

వారందరికీ చచ్చిపోవాలనే బుద్ధి పుట్టింది. లక్ష్మీ, ఇందిర అన్న, కారు క్రింద పడబోయి, ఎలాగో బ్రతికాడు. ఈ కథలో పాత్రలు, అన్నీ, దగా పడ్డ తమ్ముళ్ళు, చెల్లెళ్ళు. వారివన్నీ, చల్లారిపోయిన సంసారాలు. తాత వారందరికీ బతకడంలోనే మాధుర్యం ఉందనీ, ధైర్యంగా బతకాలనీ, హితబోధ చేశాడు. వారందరికీ అణా కాఫీలు ఇప్పించాడు. మనిషికి ఒక్క అణాతో, అందరికీ మళ్ళీ ఎంతో ఆశ వచ్చింది.

**సమగ్రమైన తప్పులు లేని జవాబుకు పూర్తి మార్కులు ఇవ్వ వచ్చు**

ii) 'తెరచిన కళ్ళు' నాటికలో డాక్టరు కళ్ళను సత్యం తెరిపించిన విధానం వివరించండి.

జ ) 'సత్యం', కంటి వైద్యుడు డా॥ సుదర్శన్ వద్ద, సహాయకుడిగా, జూనియర్ డాక్టరుగా, ఉండేవాడు. సత్యం, డాక్టరుకు నీడలా ఉండి, ఆయనకు బాగా సాయం చేసేవాడు. ఆ డాక్టరు సుదర్శన్, మంచి పేరు గల డాక్టరు. పుట్టు గ్రుడ్డివార్కి, ప్రమాదంలో కళ్ళుపోయిన వార్కి, ఆపరేషన్ చేసి, తిరిగి వారికి పూర్తి చూపు తెప్పించేవాడు. సత్యానికి, చిన్న కేసులయినా చేయడానికి సరిపడ విద్య, తన పెద్ద డాక్టరు సుదర్శన్ దగ్గర, నేర్చుకోవాలనే మంచి పట్టుదల ఉండేది. తనకు కొంచెం కంటి వైద్యం నేర్పమని, సత్యం, డా॥ సుదర్శన్ను, ఎన్నోసార్లు, ఎంతగానో, బ్రతిమాలాడు. కాని స్వార్థపరుడైన ఆ డాక్టరు, అందుకు అంగీకరించలేదు. సత్యాన్ని ఆపరేషన్ గది దగ్గరికి కూడా ఆయన రానిచ్చేవాడు కాదు.

సత్యం మాత్రం, డాక్టరు దగ్గర గల విద్య ఆయనతోనే పోగూడదని.. జీవితం క్షణభంగురమనీ, పుట్టబోయే వారికి కూడా దారి చూపే వెలుగు ఉండాలనీ, తనకు విద్య నేర్పమనీ, డాక్టరును ప్రాధేయపడి, ఆయన పాదసేవ చేశాడు. డాక్టరు ససేమిరా, సత్యానికి విద్య చెప్పనన్నాడు.

సత్యం, పట్టుదల గలవాడు. అందుకే డాక్టరుకు తెలియకుండా, ఆయన రాసుకున్న నోట్సును అంతా చదివాడు. డాక్టరు వద్దన్నా, ఆయన ఆపరేషన్ చేసేటప్పుడు, రంధ్రంలో నుండి, అంతా చూసేవాడు. ఒక్కొక్కసారి నర్సు వేషం వేసుకొని, డాక్టరుకు తెలియకుండా, ఆపరేషన్ సమయంలో, ఆయన ప్రక్కనే ఉండి, కంటి వైద్యంలో మెలకువలను గ్రహించాడు.

ఒకసారి రైలు ప్రయాణంలో డాక్టర్ సుదర్శన్ కంట్లో నిప్పురవ్వలు పడి, ఆయన కళ్ళుపోయాయి. డాక్టరూ, ఆయన భార్యా, ఏడ్చారు. డాక్టరుకు పశ్చాత్తాపం కలిగింది. ఎవరికీ తన విద్య చెప్పలేకపోయానని, అప్పుడు డాక్టరు బాధపడ్డాడు.

కంటి వైద్యం తెలిసిన సత్యం, డాక్టరుకు ఆపరేషన్ చేసి, తిరిగి చూపు తెప్పించాడు. ఈ విధంగా, సత్యం, డాక్టర్ గారి, కళ్ళనే కాక, మనోనేత్రాల్ని సైతం, తెరిపించాడు.

**సమగ్రమైన తప్పులు లేని జవాబుకు పూర్తి మార్కులు ఇవ్వ వచ్చు**

**13. కింది ప్రశ్నలలో ఒకదానికి 20 వాక్యాలలో జవాబు రాయండి.**
**1x6=6**

i) నాటక లక్షణాలను గురించి వివరించి, ఏదైనా ఒక నాటకాన్ని పరిచయం చేయండి.

నాటకం అంటే ఏమిటో తెలిపి నాటకానికి ఉండవలసిన లక్షణాలను వ్రాస్తే - 3 మార్కులు

ఏదైనా ఒక నాటకాన్ని గురించి క్లుప్తంగా వివరిస్తే - 3 మార్కులు

అక్షర దోషాలు లేకుండా చక్కగా వివరించి వ్రాస్తే పూర్తి మార్కులు ఇవ్వవచ్చు

ii) శతక లక్షణాలు తెలిపి మీకు తెలిసిన రెండు నీతి శతకాలు గురించి వివరించండి.

శతకం అంటే ఏమిటో తెలిపి శతకానికి ఉండవలసిన లక్షణాలను వ్రాస్తే - 3 మార్కులు

రెండు నీతి శతకాలు గురించి క్లుప్తంగా వివరిస్తే - 3 మార్కులు

అక్షర దోషాలు లేకుండా చక్కగా వివరించి వ్రాస్తే పూర్తి మార్కులు ఇవ్వవచ్చు

**14 .ఈ క్రింది వానిలో ఒకదానికి జవాబునివ్వండి. 1**
**x4 =4**

**I )శ్రీశ్రీ వారి రచనాశైలి సమాజ చైతన్యానికి ఉపకరించిన విధము తెలుపుము.**

 జ ) శ్రీశ్రీ ని పరిచయం చేస్తే 2 మార్కులు
శ్రీశ్రీ వారి రచనాశైలి గురించి తెలిసిన విషయాన్ని చక్కగా ఉదాహరణలతో వివరిస్తే 2మార్కులు

**ii) చేమకూర వేంకట కవి గురించి రాయండి?**

 జ ) చేమకూర వేంకట కవి ని పరిచయం చేస్తే - 2 మార్కులు
చేమకూర వారి రచనలు,రచనా వైశిష్ట్యం మున్నగు అంశాలతో జవాబు రాస్తే - 2మార్కులు

**Iii)కందుకూరి సంఘ సంస్కరణలు వివరించండి?**

 జ ) **కందుకూరి** ని పరిచయం చేస్తే 1 మార్కు
**కందుకూరి సంఘ సంస్కరణల** అంశాలతో జవాబు రాస్తే -3 మార్కులు

అక్షర దోషాలు లేకుండా చక్కగా వివరించి వ్రాస్తే పూర్తి మార్కులు ఇవ్వవచ్చు